క్లుప్తంగా

ప్రతిఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి



నిజామాబాద్‌అర్బన్: మహాత్మ గాంధీ అడుగు జాడల్లో యువత, విద్యార్థులు నడవాలని గిరి రాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. నగరంలోని గిరి రాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన, సీబీసీ ఎఫ్ పీవో ధర్మ నాయక్, జిల్లా యువజన అధికారి శైలి బెల్లాల్, అధ్యాపకులతో కలసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. గాంధీజీ త్యాగాలు చిరస్మరణీయమన్నారు. అనంతరం 'స్వచ్ఛతా హీ సేవ' ప్రతిజ్ఞ చేశారు. పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. దుబ్బ లో ఎన్ఎస్ఎస్, కళాశాల ఆధ్వర్యంలో జూట్ బ్యాగులను పంపిణీ చేశారు. అబ్దుల్ రఫీక్, రంగరత్నం వెంకట రమణ, నాగజ్యోతి, సుధాకర్‌రావు, నరేష్, దస్తప్ప, రజిత పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వాల్యూయర్స్ దినోత్సవం



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): మండలంలో 55వ జాతీయ వాల్యూయర్స్ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రముఖ రిజిస్టర్డ్ వాల్యూయర్ గజవాడ నరేందర్ గుప్తాను ఎస్‌బీఐ హెచ్ఎల్‌సీలు సత్కరించారు. పోతునూరి భరత్‌కుమార్, కావేటి రాకేష్, షేక్ ముషార్రఫ్, సాయరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించాలి



నిజామాబాద్ నాగారం: క్రీడలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా విద్యార్థులలో ఆత్మ విశ్వాసం, పరిశీలనాత్మక దృష్టి పెరుగుతుందని జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. వినాయక్‌నగర్‌లో గల యోగ భవనంలో బుధవారం క్యూరియస్ తైక్వాండో అకాడమీ కలర్ బెల్ట్ ప్రదానోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. అకాడమి వ్యవస్థాపకుడు వినోద్ నాయక్, రాంచందర్‌నాయక్, సాయిబసవ, ఆకుల ప్రసాద్, నవతే కిషోర్, వినోద్‌నాయక్, రాకేష్ పాల్గొన్నారు.

విద్యార్థికి అనుభవపూర్వక విద్య అవసరం



నిజామాబాద్ నాగారం: విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి జరగాలంటే అనుభవ పూర్వక విద్య అవసరమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్ర రామారావు అన్నారు. బుధవారం నాందేవ్‌వాడలోని మల్లు స్వరాజ్యం ట్రస్టు భవనంలో బాలోత్సవంపై శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సృజనాత్మకత వెల్లివిరిసే విధంగా ఆటపాటలతో బాలోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. రిసెప్షన్ కమిటీ చీఫ్ పాటర్న్ జయసీ నెహ్రూ మాట్లాడుతూ.. విద్యార్థులకు బట్టీ చదువులు కాకుండా ఆటపాటలతో చదువులు నేర్పించడం కోసం బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలోత్సవ కమిటీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ సూరి, రామ్మోహన్‌రావు, చంద్రయ్య, నరసింహులు, గగన్ కుమార్, విజయానందరావు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ఎంబీబీఎస్ సీటు

- ఆర్థికసాయం కోసం ఎదురుచూపు

రుద్రూర్: కోటగిరికి చెందిన నిఖిత ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించింది. కానీ ఆమె తల్లిదండ్రులు అనిత, యాదు నిరుపేదలు కావడంతో హాస్టల్‌లో ఉండి చదవడానికి భారీగానే ఖర్చవుతుందని వి ద్యార్థిని ఆవేదన చెందుతోంది. పేదరికాన్ని జయించి ఎంబీబీఎస్ సీటు ఫ్రీగా సాధించినప్పటికి తన చదువు సాఫీగా పూర్తి కావడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. తన చదువుకు దాతలు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేస్తోంది.నిఖిత తండ్రి సెల్ నెంబర్ 99514 42621కు ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాలని కోరుతున్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి



తెయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం మహాత్మ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు అన్ని మండలాలు, గ్రామాల్లో గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు స్థానిక అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. నగరంలోని గాంధీచౌక్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు పూర్తవుతున్నా.. ఆ మహనీయుడు కలలు కన్న స్వరాజ్యం సాధించలేకపోయామని పేర్కొన్నారు. జిల్లాకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో లాల్ బహదూర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం, చిత్రపటాలకు కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.



గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నాయకులు





గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ మకరంద్



మేయర్ నీతూకిరణ్



జీజీహెచ్‌లో..



నగరంలో శాస్త్రి విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



సీపీ కార్యాలయంలో..



డీఐజీ కార్యాలయంలో..



నగరంలో శాస్త్రి విగ్రహానికి పూలమాలవేస్తున్న బార్ ప్రతినిధులు



మెడికల్ కళాశాలలో..



బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో..



మంచిప్ప గ్రామంలో...



ధర్పల్లి ఎంపీడీవో కార్యాలయంలో..



ఖానాపూర్ గ్రామంలో..



నడిపల్లి గ్రామంలో..



నగరంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో..



నగరంలో మాట్లాడుతున్న జెడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు



మోపాల్ ఎంపీడీవో కార్యాలయంలో..



నిజామాబాద్ ఏఎంసీ ఆధ్వర్యంలో..



సిరికొండ మండల కేంద్రంలో..



న్యావనంది గ్రామంలో..



నగరంలోని వైఎస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో..

ఘనంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం



నగరంలో బతుకమ్మ ఆడుతున్న మేయర్ నీతూకిరణ్, మహిళలు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో బుధవారం బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. పితృ అమావాస్య రోజు నుంచి 9రోజుల పాటు సంబురాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా మొదటిరోజు మహిళలు ఎంగిలిపూలతో బతుకమ్మను తయారు చేశారు. అనంతరం తమ ఇళ్ల ముంగిట పెట్టి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఉత్సాహంగా పాటలు పాడారు. అనంతరం నీటిలో నిమజ్జనం చేశారు. నగరంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మేయర్ నీతూకిరణ్ పాల్గొని, బతుకమ్మ ఆడారు.





నగరంలో మహిళలు.. బతుకమ్మతో చిన్నారి..



సారంగపూర్ గ్రామంలో..

సమాచారం..

డీజేలకు అనుమతి లేదు

మోపాల్: మండలంలోని అన్ని గ్రామాల్లో డీజేలు, సౌండ్ సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతులు లేవని మోపాల్ ఎస్ఐ యాదగిరి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. డీజేలు పెట్టాలనుకునే వారు పోలీసులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా డీజేలు ఏర్పాటు చేస్తే, సీజ్ చేస్తామని, చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నేడు నిజామాబాద్ నగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని డీ–9 సుభాష్‌నగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. కంఠేశ్వర్, హైదరాబాద్ బైపాస్ రోడ్డు, చంద్రశేఖర్ కాలనీ ప్రాంతాల్లో నేడు ఉదయం 10గం.లనుంచి 11గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆయుర్వేద వైద్యశిబిరం

బోధన్‌రూరల్: మండలంలోని ఏరాజ్‌పల్లి, మిట్టాపూర్ గ్రామాల్లో బుధవారం ఇస్కాన్ సంస్థ బోధన్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయుర్వేద వైద్యులు దత్తు, గుమ్మడివెల్లి శ్రీనివాస్ గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,900	వెండి (కిలో)	94,000
22 క్యారెట్స్	71,872		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	50	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	40	60	దోసకాయ	40	60
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	45	75
పాలకూర	50	90	కరివేపాకు	50	75
మెంతికూర	60	100	చామగడ్డ	50	75
కొత్తిమీర	60	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 10.30 చిట్టి పొట్టి(తెలుగు)-7.30 సత్యం సుందరం(తెలుగు)- 10.10
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్ -4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం(తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో కొనసాగిన 'స్వచ్ఛతా హీ సేవ'

నిజామాబాద్ సిటీ: నగరాన్ని క్లీన్‌సిటీగా మార్చడంలో పారిశుధ్య కార్మికులు ప్రముఖపాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు వెలకట్టలేనివని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి, స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్, మేయర్ నీతూకిరణ్‌లు హాజరు కాగా.. కార్మికులు నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం (ఎస్‌హెచ్‌ఎస్) స్వచ్ఛతా హీ సేవ ఆకారంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో ప్రతీరోజు వందల టన్నుల చెత్త తయారవుతోందని, కార్మికులు ఇంటింటికీ తిరుగుతూ చెత్తను సేకరిస్తున్నారన్నారు. నగరాన్ని అద్దంలా మెరిసేలా చేయడంలో పారిశుధ్య కార్మికులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. మేయర్ నీతూకిరణ్ మాట్లాడుతూ.. కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. మున్సిపల్ కమిషనర్ మకరందు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు తమ వంతు విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు. సమర్థవంతంగా పనిచేసేవారికి ఎప్పుడూ ప్రోత్సాహం దొరుకుతుందన్నారు. అనంతరం కార్మికులు, చెత్త వాహనాలు నడిపే డ్రైవర్లు, సానిటేషన్ పర్యవేక్షకులకు ఎమ్మెల్యే, అధికారులు ప్రశంసాపత్రాలు అందించారు. డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, అడిషనల్ కమిషనర్ శంకర్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.





పారిశుధ్య కార్మికులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్.. కార్మికుల మానవహారం

డిచ్‌పల్లిలో..

డిచ్‌పల్లి: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్ఎస్ఈటీఐ) ఆధ్వర్యంలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ అభ్యర్థులు ఆర్ఎస్ఈటీఐ నుంచి డిచ్‌పల్లి బస్టాండ్ వరకు స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణతో పాటు పక్కనే ఉన్న కాశీ విశ్వనాథ ఆలయం ఆవరణలో పరిసరాలను శుభ్రం చేశారు. సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్, సిబ్బంది భాగ్యలక్ష్మి, రామకృష్ణ, నవీన్, లక్ష్మణ్, రాజు, ఏసీ రిపేరింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవాల్గోట్‌లో..

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటారు. నాయకులు గాదారి నర్సారెడ్డి, నర్సింగ్, నర్సారెడ్డి, శ్రీకాంత్, గంగారెడ్డి, కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.





డిచ్‌పల్లిలో ఎస్‌బీఐ ఆర్ఎస్‌టీఐ ట్రెయినీ అభ్యర్థుల శ్రమదానం.. పెద్దవాల్గోట్‌లో మొక్కలు నాటుతున్న నేతలు

రక్తదాన శిబిరం

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని మా ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 60 మంది యువకులు రక్తదానం చేశారు. సంస్థ సభ్యులు అరుణ్, నారా గౌడ్, రమేష్, వెంకటరమణ, మల్లేష్, ఉదయ్, నవనీత్, సంజీవ్, గంగాధర్, గంగారెడ్డి, లక్ష్మీనారాయణ, సుదర్శన్,ముత్యం ఉన్నారు.